## క్లుప్తంగా

### ఎస్‌ఐకి సన్మానం


ఎస్‌ఐ వెంకటేశ్‌ను సన్మానించిన నాయకులు

ఆమనగల్లు: ఎస్‌ఐ వెంకటేశ్‌ను ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఎస్‌ఐని డీఎస్‌పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేశ్, బలరాం, శ్రీకాంత్, ప్రవీణ్, హరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సవ కమిటీకి..


కమిటీ సభ్యులను సన్మానిస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి


కడ్తాల్: మండల కేంద్రంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, రాములు, మల్లేశ్‌గౌడ్, ఆంజనేయులు, హన్మానాయక్, నరేందర్‌రెడ్డి, రాంచందర్, వెంకటయ్యగౌడ్, రవి, రాజు, చంద్రయ్య, జంగయ్య, రాములు, కృష్ణయ్య, నర్సింహ, శ్రీనివాస్, వెంకటేశ్, పాండు, గణేశ్, శ్రీమన్నారాయణ తదితరులు ఉన్నారు.

### సర్కారు బడులకు బెంచీలు


తరలించేందుకు సిద్ధంగా ఉన్న బెంచీలు

ఇబ్రహీంపట్నం: మాజీ సర్పంచ్ తాండూరి జనార్దన్‌రెడ్డి దండుమైలారం జెడ్పీహెచ్‌ఎస్‌కు వితరణ చేసిన బెంచీలను మండల పరిధి గ్రామాల పాఠశాలలకు గురువారం పంపిణీ చేసినట్లు విద్యాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. మనఊరు–మనబడి కింద కొత్త బెంచీలు ఈ పాఠశాలకు మంజూరు కావడంతో.. ఇక్కడి బల్లలను ఆయా బడులకు పంపినట్లు పేర్కొన్నారు. పోచారం 25, రాంరెడ్డిగూడ 10, ఎంపీ పటేల్‌గూడకు 5, నెర్రపల్లికి 20, దండుమైలారం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు 15 పంపినట్లు ఆయన వెల్లడించారు.

### విద్యుత్ సమస్యలు పరిష్కరించండి


డీఈకి వినతిపత్రం అందజేస్తున్న శ్రీలత

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఉమర్‌ఖాన్ గూడ, సంఘీనగర్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని బీజేపీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత కోరారు. ఈ మేరకు గురువారం ఇబ్రహీంపట్నం డివిజనల్ ఇంజినీర్ పి.యాదగిరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, స్తంభాల షిఫ్టింగ్, కొత్త పోల్స్ ఏర్పాటు, వేలాడుతున్న తీగలను సరిచేయాలని పేర్కొన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన డీఈ.. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

### వ్యవసాయ అధికారికి సన్మానం


శ్రీనివాస్‌గౌడ్‌ను సత్కరిస్తున్న మాజీ సర్పంచ్

ఆమనగల్లు: మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్‌ను పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీనునాయక్, పలువురు రైతులు ఘనంగా సన్మానించారు. 11 సంవత్సరాల క్రితం ఆమనగల్లు మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన శ్రీనివాస్‌గౌడ్.. మరలా ఇక్కడ విధులు నిర్వహించండం సంతోషంగా ఉందని రైతులు అన్నారు.

**యాచారంలో.. రవినాథ్‌కు**

యాచారం: కొత్తగా బాధ్యతలు చేపట్టిన మండల వ్యవసాయ అధికారి రవినాథ్‌ను గురువారం కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. స్థానిక రైతు వేదికలో ఏఓతో పాటు పలువురు వ్యవసాయ శాఖ అధికారులను ఆయన సన్మానించారు.


తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు


మొలకల బుట్టతో మహిళల ఊరేగింపు

# కనుల పండువగా తీజ్

**బంజారాల సంప్రదాయానికి ప్రతీక**

- కల్వకుర్తి, మహేశ్వరం ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, సబితారెడ్డి

కడ్తాల్: గిరిజనుల సంస్కృతి సంప్రదాయలకు తీజ్ ఉత్సవాలు ప్రతీక అని ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, సబితారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధి గానుగుమార్లతండాలో తీజ్ సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే మొలకల పండుగ గిరిజనులకు ఎంతో ప్రీతి పాత్రమైనదని చెప్పారు. కనుమరుగవుతున్న గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.

**సంప్రదాయ నృత్యాలతో..**

ఉత్సవాలను పురస్కరించుకుని గిరిజన యువతులు తొమ్మిది రోజులుగా ఎంతో నియమ నిష్టలతో ఉపవాస దీక్షలతో ధాన్యాలతో కూడిన మొలకల బుట్టలను తయారు చేశారు. ఉత్సవం సందర్భంగా నెత్తిన మొలకల బుట్టలతో సంప్రదాయ నృత్యాలతో, డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగింపుగా ఆలయాలకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొలకల బుట్టలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ ఎస్టీమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కల్యాణ్‌నాయక్, రాష్ట్ర నాయకుడు శంకర్‌నాయక్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీటీసీ మాజీ సభ్యులు దశరథ్‌నాయక్, ఉప్పల వెంకటేశ్, విజితారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్పతినాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు హంశ మోత్యానాయక్, లక్ష్మీనర్సింహరెడ్డి, శేఖర్‌గౌడ్, నాయకులు లక్పతినాయక్, సేవ్యానాయక్, శ్రీనునాయక్, యాట నర్సింహ, బీక్యానాయక్, బీచ్యానాయక్, రాజునాయక్, సూర్య, భాస్కర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వీరయ్య, లాయక్‌అలీ, జహంగీర్‌అలీ, శ్రీనునాయక్ తదితరులు ఉన్నారు.


నెత్తిన మొలకల బుట్టలతో యువతులు


వేడుకల్లో బీజేపీ ఎస్టీమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

# గిరిజనుల అభివృద్ధికి నిధులివ్వండి

**మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

కడ్తాల్: అన్ని రంగాల్లో వెనుకబడిన గిరిజనుల సంక్షేమాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. గిరిజనుల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు రూ.10 వేల కోట్ల చొప్పున నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధి గానుగుమార్లతండాలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, అదే విధంగా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత మాకే దక్కిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 320కి పైగా గిరిజన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో చేపట్టి, ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ మాజీ సభ్యులు ఉప్పల వెంకటేశ్, దశరథ్‌నాయక్, విజితారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు సేవ్యానాయక్, వీరయ్య, లాయక్‌అలీ, టిక్‌లాల్, శ్రీను ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# ఘనంగా గ్రామదేవతలకు బోనాలు


ఆమనగల్లు: పట్టణంలో బోనాల ఊరేగింపు


ఆమనగల్లు: బోనాల ఊరేగింపులో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా


మాడ్గుల: కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల పూజలు

ఆమనగల్లు/తలకొండపల్లి/యాచారం/మాడ్గుల: గ్రామ దేవతలకు భక్తులు బోనం ఎత్తారు. గురువారం ఆమనగల్లు పట్టణంలో యాదవ, రజక, దళిత సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు, యడవల్లి, మాదాయిపల్లి, దేవుని పడకల్, జూలపల్లి పోచమ్మ, మైసమ్మకు, యాచారం మండల పరిధి నక్కర్తమేడిపల్లిలో పోచమ్మ, కుర్మిద్దలో ఈదమ్మకు గ్రామస్తులు బోనం ఎత్తగా.. మాడ్గుల మండల పరిధి నల్లా చెరువు గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామికి, కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో కాటమయ్యకు భక్తులు బోనాలు చేశారు. ఈ సందర్భంగా నెత్తిన బోనంతో భక్తులు ఊరేగింపుగా ఆలయాలకు చేరుకున్నారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేవారు. నైవేద్యంగా బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.


యాచారం: కుర్మిద్ధ గ్రామంలో ఈదమ్మ బోనాల ఊరేగింపు


కడ్తాల్: చరికొండలో..

### హాస్టల్ తనిఖీ

తలకొండపల్లి: మండల కేంద్రంలోని బాలుర ఎస్సీ వసతి గృహాన్ని గురువారం ఎంపీడీఓ శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం, డైనింగ్‌హాల్, స్టోర్‌రూం, వాటర్ ట్యాంకులను పరిశీలించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీఓ సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘు, పంచాయతీ కార్యదర్శి సత్యం, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఎంపీడీఓ శ్రీకాంత్**


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ, ఎంపీఓ

తలకొండపల్లి: వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి తీర్చిదిద్దాలని ఎంపీడీఓ శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతంతో పాటు, భోజన తదితర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. ఏ రోజు పాఠాలను ఆ రోజే చదువుకోవాలని, అర్థం కాని విషయాలను ఉపాధ్యాయులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘు, కార్యదర్శి సత్యం, వార్డెన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

### వైద్యశిబిరం విజయవంతం

తలకొండపల్లి: తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, ఆమనగల్లు లయన్స్‌క్లబ్, కామినేని ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ నేతృత్వంలో గురువారం డాక్టర్లు అఖిల్, అనిల్‌లు 216 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, నాయకులు నరోత్తమ్‌రెడ్డి, బాలకుమార్‌గౌడ్, గిరి, బ్రహ్మచారి, శేఖర్, తిరుపతిరెడ్డి, మధు, మల్లేశ్, పర్వతాలు యాదవ్, లక్ష్మణ్ నాయక్, దేవ్లనాయక్, పవన్, సాయినాథ్, కృష్ణ, గ్రామ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

# సమస్యలపై రాజీలేని పోరాటం

**టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్**

ఇబ్రహీంపట్నం రూరల్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధి ఆదిబట్ల మున్సిపాలిటీ ప్రభుత్వ పాఠశాలల్లో సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడారు. ఓపీఎస్ పునరుద్ధరణ అయ్యేంత వరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని చెప్పారు. పెండింగ్ డీఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. మోడల్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, సకాలంలో వేతనాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. కేజీబీవీ ఉద్యోగులకు బేసిక్ పేతో కూడిన వేతనాన్ని చెల్లించాలని, హెల్పర్స్‌ను నియమించి పనిభారం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, సీనియర్ నాయకులు గోపాల్, బొందయ్య, రవికుమార్, లక్ష్మయ్య, జహీర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


యూటీఎఫ్ సభ్యత్వాలు అందజేస్తున్న గోపాల్

# వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి

మాడ్గుల: తెలుగు భాషా దినోత్సవంలో భాగంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఇర్విన్ విద్యార్థినికి మొదటి బహుమతి దక్కింది. గురువారం సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన పోటీల్లో తెలుగు భాష ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై పదో తరగతి విద్యార్థిని రమ్యశ్రీ ప్రతిభ చూపగా.. రాష్ట్రపతి నిలయం ఎండీ డాక్టర్ రజిని బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్వతాలు, ఉపాధ్యాయ బంధం విద్యార్థిని అభినందించారు.


విద్యార్థిని రమ్యశ్రీకి బహుమతి అందజేస్తున్న రాష్ట్రపతి నిలయం ఎండీ డాక్టర్ రజిని

# పట్టుదలతో లక్ష్యం చేరుకోవాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

అబ్దుల్లాపూర్‌మెట్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా విద్యనభ్యసించి.. లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని బ్రిలియంట్ విద్యాసంస్థల ఆవరణలో గురువారం బీటెక్ విద్యార్థుల ఓరియంటేషన్ నిర్వహించారు. ఇందులో డీఆర్‌డీఎల్ శాస్త్రవేత్త డాక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యనందించేందుకు మా విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని చెప్పారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, డిఫెన్స్‌లో ఉద్యోగ అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బ్రిలియంట్ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ రుస్తుం, కేఎస్‌ఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్, కళాశాల డైరెక్టర్ కసిరెడ్డి రఘోత్తంరెడ్డి, కళాశాల ఏవోలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


క్రీడాకారులతో ఎంపీడీఓ, ఉపాధ్యాయులు

**ఎంపీడీఓ సుజాత**

కడ్తాల్: విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లోనూ రాణించాలని ఎంపీడీఓ సుజాత అన్నారు. మండల కేంద్రంలోని ఫార్చున్ బటర్‌ఫ్లై సిటీ క్రీడా మైదానంలో మూడు రోజులుగా కొనసాగిన జోనల్ స్థాయి ఫ్రీడమ్ కప్ క్రికెట్ టోర్నీ గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు, రన్నరప్‌గా ద్వితీయ స్థానంలో నిలిచిన మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాల టీంలకు ఎంపీడీఓ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న వసతులను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆటల్లో ప్రతిభ చూపుతూ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక వికాసం పెంపొందుతుందని, ఆటల్లో రాణించడం వలన భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాలో తగిన ప్రాధాన్యత లభించనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి భీముడు, నోడల్ అధికారి జంగయ్య, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్, పీడీలు జ్యోతి, రాధ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌కు స్వాగతం


బెల్లయ్యనాయక్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు: గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌కు చెంచు సంఘం రాష్ట్ర నాయకుడు, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా స్వాగతం పలికారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ప్రాంతంలోని చెంచు పెంటల పర్యటనకు వెళ్తున్న క్రమంలో ఆయనకు ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం సేవాలాల్ గుట్ట.. సేవాలాల్ మహారాజ్ విగ్రహం వద్ద బెల్లయ్య పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటారు. నాయకులు రాములు, రవీందర్ నాయక్, కృష్ణనాయక్, సురేశ్‌నాయక్, శ్రీధర్, అనిల్, జయరాం నాయక్, అలీం, దశరథ్ నాయక్, శంకర్, రాజ్‌కుమార్, ఫరీద్, బాబా, సురేశ్, కుమార్‌గౌడ్, గోపి, రాకేశ్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

కడ్తాల్: మండల కేంద్రంలోని సత్యసాయి మందిరంలో స్త్రీ శక్తి లలితాంబిక బృందం, సాయి మందిర దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లలితా పరమేశ్వరి యంత్ర విగ్రహ ప్రతిష్ఠాన ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గురువారం మండపారాధన, హోమం, జలాధివాస హోమం, మంత్ర పుష్పం, చండీహోమం, ధాన్యాదివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎలికంటి జ్ఞాన ప్రసూనాంబ శర్మ, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, శేఖర్‌గౌడ్, బీచ్యానాయక్, జహంగీర్, ప్రభు, రాఘవాచారి, శ్రీనివాస్, మల్లేశ్, మల్లప్ప, రాములు, వెంకటేశ్వర శర్మ, ఇమ్రాన్, స్త్రీ శక్తి లలితాంబిక బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు